RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 153 శనివారం మార్చి 29 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ఆర్టీఏ మెంబర్ గా డాక్టర్ "సూర్య వర్మ



**-ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుంది**
**-ఆర్టీఏ మెంబర్ గా సూర్య వర్మ**
**-నియామక పత్రం అందజేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**-జిల్లా రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యునిగా సూర్య వర్మ**
**-రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు**
**-ఈ ప్రజా ప్రభుత్వంలో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు.**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా:కష్ట సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకి తగిన ప్రాముఖ్యత ఉంటుందనీ, అందులో భాగంగా జిల్లా రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యునిగా సూర్య వర్మ పదవి చేపట్టడం ఉదాహరణ అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో నామినేట్ పదవులలో బీసీలకు అవకాశాన్ని కల్పిస్తూ



నియోజకవర్గంలోని మొదటిగా డాక్టర్ సూర్య వర్మను నియమిస్తూ శుక్రవారం నియామక పత్రం అందజేసి, పూర్తి స్థాయిలో ఈ నియమకాన్ని అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య వర్మ మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో కష్టపడుతున్న ప్రతి కార్యకర్తలను గుర్తించి వారికి సరైన సముచిత స్థానం కల్పిస్తున్నందుకు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్గా తన బాధ్యతలను నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



